

తెలుగు దిన పత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

## నిజామాబాద్

బుధవారం 06 మార్చి 2024 పేజీలు 8

ప్రతి అక్షరం - ప్రజల కోసం

ప్రజాజ్యోతి

తెలుగు దినపత్రిక

జర్నలిస్టులు కావలెను

మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...

ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.

- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పుడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.

నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను.

నిజామాబాద్ సిటీ, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్‌వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.

www.prajajyothinews.com www.epaperprajajyothinews.com

సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305

# అక్రమార్కుల గుట్టు వీడేనా..?

నిజామాబాద్ లో భూ అక్రమాలకు పాల్పడిన అక్రమార్కులపై సిఎంఓ కన్నేసింది. కోట్ల రూపాయల విలువైన భూమిని కబ్జా చేసి బాధితులకు ఎగనామం పెట్టాలని ప్రయత్నం కొనసాగింది. హంగు హర్భాటంతో ఆర్థిక బలంతో అన్ని అనుమతులు పొందారు. చేసేదేమీ లేక బాధితులు సిఎంఓ కు చేరారు. దీంతో సిఎంఓ ఆదేశాల మేరకు ఇంటలిజెన్సు వర్గాలు రంగంలోకి దిగాయి. గత రెండు రోజులుగా విచారణ కొనసాగుతుంది. ఇంటలిజెన్సు వర్గాలు ఆరా తీయడంతో బాధితులకు న్యాయం జరుగుతుందా.? లేదా వేచి చూద్దాం. ఇంతకీ ఈ కథ కమామిషు ఏమిటో చూద్దాం.

- సిఎంఓ కు చేరిన ఆ వెంచర్ పంచాయతీ
- చక్రం తిప్పుతున్న డెవలపర్స్, ఫైనాన్షియర్స్
- రెండు రోజులుగా ఇంటలిజెన్స్ విచారణ
- అడ్డదారిలో అన్ని అనుమతులు
- వెంచర్ లో అనునిత్యం కాపలా




(నిజామాబాద్ బ్యూరో - ప్రజాజ్యోతి - ఎడ్ల సంజీవ్):

### ఇదీ సంగతి...

నిజామాబాద్ నగర పరిధిలోని మాధవ నగర్ బైపాస్ రోడ్ లో వెలిసిన రియల్ ఎస్టేట్ వెంచర్ లో ప్లాట్లు కొను"గోల్ మాల్" చేసి సుమారు 68 మంది బాధితులకు డెవలపర్స్, ఫైనాన్సియర్స్ కలిసి కుచ్చు టోపీ పెడుతున్నారు. డెవలపర్స్ కు ఫైనాన్స్ ఇచ్చిన కొందరు బడా బాబులు ఆ భూమిని సెక్యూరిటీ కింద తమ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకొని అమాయకులను నట్టేట ముంచుతున్నారు. ముందుగా జేజే డెవలపర్స్, పట్టేదారుల నుంచి సర్వే నెంబర్: 265, 268 పాంగ్రా (బి) రెవెన్యూ శివారుతో పాటు డిచ్పల్లి మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామ శివారులోని సర్వే నెం. 1248/2 సుమారు ఎ? 16-20 గుంటల భూమిని కొనుగోలు చేశారు. 60 శాతం మేర నగదు పట్టేదారులకు చెల్లించారు. ఆ తరువాత మరో రూ.14 కోట్ల పెట్టుబడి పెట్టాల్సి ఉండగా, ఫైనాన్షియర్ల ను ఆశ్రయించారు. జే జే డెవలపర్స్ కు 14 కోట్ల రూపాయలు ఫైనాన్స్ ఇచ్చిన నలుగురు వ్యక్తులతో పాటు వెంకటేశ్వర

మిగతా 2లో..

# భాస్కరునికి బాట ఎటూ...?

- డిసిసిబి చైర్మన్ పై అవిశ్వాసం
- జహీరాబాద్ ఎంపి అభ్యర్థిగా ప్రయత్నం
- కాంగ్రెస్ జెండా ఎత్తిన డైరెక్టర్లు
- వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో క్యాంపు

(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో - ప్రజాజ్యోతి - ఎడ్ల సంజీవ్)





నిజామాబాద్ జిల్లా కో - ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ (డిసిసిబి) చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పై డిసిసిబి డైరెక్టర్లు అవిశ్వాసానికి రంగం సిద్ధం చేసారు. ఇప్పటికే డిసివో కు నోటీసులు ఇవ్వడం పూర్తి చేసి క్యాంపులకు వెళ్ళారు. ఈ మేరకు డిసిఓ ఈనెల 21న అవిశ్వాస పరీక్షకు ఏర్పాట్లు చేస్తున్నారు. మరోపక్క జహీరాబాద్ బి అర్ ఎస్ ఎంపి టికెట్ వస్తుందనే ధీమాలో ఉంటూనే రాజీనామా యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. మరోపక్క బ్యాంక్ డైరెక్టర్లను సైతం కట్టడి చేసే పనిలో పడ్డారు. అడుగు ముందుకు పడక ముందే కీలకమైన డైరెక్టర్లు కొందరు ఇప్పటికే నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

మిగతా 2లో..



సారూ.. జర ఇదర్ దేకో....

- త్రాగు నీరు రాకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు....
- చాలా చోట్ల మిషన్ భగీరథ పైప్ లైన్ లీకెజీలు...
- నిద్రమత్తులో గ్రామ పంచాయతీ అధికారులు, ప్రత్యేకాధికారి, మిషన్ భగీరథ అధికారులు.....

మిగతా 2లో..

రుద్రూర్, మార్చ్ 1 (ప్రజా జ్యోతి) : అసలే ఇప్పుడు రాబోయేది వేసవికాలం కావడంతో గ్రామాల్లో త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూడాల్సిన అధికారులు త్రాగు నీటి గురించి పట్టించుకోవడం లేదని

# ప్రజా జ్యోతి కథనానికి స్పందన...

### త్రాగు నీరు రావడంతో హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు...

EFFECT



రుద్రూర్, మార్చ్ 5 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలోని 10 వ వార్డులో గత 20 రోజుల నుండి త్రాగు నీరు రాకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గత నాలుగు రోజుల క్రితం ప్రజా జ్యోతి దినపత్రికలో "సారూ.. జర ఇదర్ దేకో".. నిద్ర మత్తులో గ్రామ పంచాయతీ అధికారులు, ప్రత్యేక అధికారి, మిషన్ భగీరథ అధికారులు.. అనే ప్రచురితమైన వార్త కథనానికి అధికారులు స్పందించి పైప్ లైన్ లికేజీలకు మరమ్మతులు చేయించారని, 10 వ వార్డులో త్రాగు నీరు అందడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# కట్టారు... వదిలి పెట్టారు...

- అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం...
- ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించేదెన్నడో?....

రుద్రూర్, మార్చ్ 5 (ప్రజా జ్యోతి) : హవ్వా నవ్విపోదురు గాక.. కట్టారు.. వదిలి పెట్టారు.. రుద్రూర్ మండల

మిగతా 2లో..

# ఇంత నిర్లక్ష్యమా?...

- ప్రారంభానికి నోచుకోని గ్రంథాలయం...
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పాఠకులు...



ప్రారంభానికి నోచుకోని నూతన గ్రంథాలయ భవనం...

రుద్రూర్, మార్చ్ 5 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలో రూ.35 లక్షలతో నూతన గ్రంథాలయాన్ని నిర్మించారు. కానీ ఈ గ్రంథాలయం ప్రారంభానికి నోచుకోలేదని, దీనికి గుత్తే దారుని వైఫల్యమే కారణమా?.. అని స్థానిక ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు.

మిగతా 2లో..

# భాస్కరునికి బాట ఎటూ...?

(మొదటిపేజీ తరువాయి..)

ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. నిన్నటి వరకు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి తనయుడిగా తిరుగులేని ఆధిపత్యం



చెలాయించారు. డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ గా తనదైన ముద్ర వేసుకున్నారు. కానీ ఇప్పుడు పోచారం భాస్కర్ రెడ్డి కి ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్నట్లుగా పరిస్థితులు తయారు అయ్యాయి. డిసిసిబి బ్యాంక్ చైర్మన్ గా పదవిలో ఉంటూ డైరెక్టర్లకు కనీస గౌరవం ఇవ్వలేదనే ఆరోపణలు సైతం ఉన్నాయి. సాధారణ సమావేశాలు మినహా మిగిలిన సమయాల్లో డైరెక్టర్లకు గానీ నాయకులకు గానీ అందుబాటులో లేరనే విమర్శలు ఉన్నాయి. ఇదిలా ఉంటే మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి కి అత్యంత సన్నిహితుడిగా ఉన్న డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి ఈ అవిశ్వాసానికి తెర తీసినట్లు రుడి అయింది. అయితే ఇక్కడ ఎంత మంది డైరెక్టర్లు పార్టీ మారి, మారకుండా ఉన్నప్పటికీ బి అర్ ఎస్ చైర్మన్ సీటును తొలగిస్తారో అనేది ఆసక్తిగా మారింది.

### గతంలోనే...

నిజామాబాద్ డిసిసిబి చైర్మన్ పదవి నుంచి భాస్కర్ రెడ్డి పై అవిశ్వాసం పెట్టి తొలగించాలని గత ఏడాది కాలంగా ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రంలో సాధారణ ఎన్నికల కారణంగా వాయిదా వేసుకున్నారు. మరోవైపు చైర్మన్ పని తీరుపై అప్పటి జిల్లా ఇన్చార్జి మంత్రి ప్రశాంత్ రెడ్డి, కెటిఆర్ కి సైతం ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయింది. చివరకు ఎన్నికల్లో బి అర్ ఎస్ ప్రభుత్వం కూలిపోవడం, కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో చైర్మన్ ను తొలగించాలని పావులు కదిపారు. ఇంకేముంది ముందస్తు ప్రణాళికతో 15 మంది డైరెక్టర్లను క్యాంపులకు తరలించారు. సోమవారం తిరిగి నిజామాబాద్ వచ్చిన డైరెక్టర్లు జిల్లా కలెక్టర్, డిసివో కు నోటీసులు ఇచ్చారు. మంగళవారం తిరిగి క్యాంపులకు వెళ్ళిపోయారు. అలా వెళ్లిన వారిలో కొందరు డైరెక్టర్లు సరాసరి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

### భాస్కరుడు అటా... ఇటా...

అవిశ్వాసంపై విషయం తెలుసుకున్న భాస్కర్ రెడ్డి ముందు నుంచి డైరెక్టర్లను సర్దిచెప్పుకొని పనిలో పడ్డ ఫలితం లేకుండా పోయింది. దీనికి తోడు జహీరాబాద్ బి అర్ ఎస్ ఎంపి బిబి పాటిల్ బిజెపిలో చేరి ఎంపి టికెట్ తెచ్చుకున్నారు. ఇక్కడ సీటు ఖాళీ కావడంతో భాస్కర్ రెడ్డి దృష్టి ఇటువైపు పడింది. తండ్రితో కలిసి ఎంపి టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారనే ప్రచారం ముమ్మరం అయింది. కానీ నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో కీలకమైన డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ గా ఉన్న భాస్కర్ రెడ్డి పై అవిశ్వాసం పెట్టడం చర్చనీయాంశంగా మారింది.

కాంగ్రెస్ లో చేరిన బ్యాంక్ డైరెక్టర్లు... చైర్మన్ భాస్కర్ రెడ్డి..

# ఎమ్మెల్సీ కి సన్మానం

**సిరికొండ, మార్చ్ 5 (ప్రజా జ్యోతి)** శ్రీనివాస్



టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మండలంలోని గుడి లింగాపూర్ గ్రామానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో పెద్ద వాళ్ళు గ్రామ పరిధిలోని త్రీ హిల్స్ అన్నపూర్ణేశ్వరి మాత మందిర సమీపంలో అన్నపూర్ణేశ్వరి మాత ఆలయానికి దర్శనార్థం వెళ్లగా పెద్దవాల్గోట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ల్యాఖత్ అలీ నర్సారెడ్డి రాములు నరసింగరావు శ్రీనివాస్ సురేందర్ తదితరులు ఘనంగా సన్మానించారు అన్నపూర్ణ మాత ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

# అక్రమార్కుల గుట్టు వీడేనా.?

(మొదటిపేజీ తరువాయి..)

కన్స్ట్రక్షన్స్ యజమానులు సెక్యూరిటీ కింద ఆ భూమిని తమ పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అయితే గత 4 ఏళ్ల క్రితమే జే జే డెవలపర్స్ ఆ భూమిని ప్లాట్లుగా అభివృద్ధి చేసి అమ్మకాలు జరిపారు. ఇందులో సుమారు 68 మంది ప్లాట్లు కొనుగోలు చేసి అగ్రిమెంట్ చేసుకొని 90 శాతం మేరకు డబ్బులు చెల్లించారు. ఈ విషయాన్ని జేజే డెవలపర్స్, ఫైనాన్స్ ఇచ్చిన వారికి ముందే తెలపగా, వారు సమ్మతించినట్లు తెలిసింది. ప్లాట్లు కొనుగోలు చేసిన వారు చెల్లించిన డబ్బులతో పాటు ఫైనాన్సియర్స్ ఇచ్చిన డబ్బులను భూ యజమానులకు ఇచ్చామని, త్వరలోనే ఫైనాన్సియర్స్ తో మాట్లాడి ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తామని డెవలపర్స్ కాలయాపన చేస్తూ వచ్చారు.

### ఇక్కడే వచ్చిన చిక్కు...

ప్రస్తుతం ఆ భూమి విలువ సుమారు రూ.60 కోట్లకు చేరగా, ఫైనాన్సియర్స్ కుట్రలకు తెర లేపారు. డెవలపర్స్ పై ఒత్తిడి పెంచి అర్థ,అంగ బలాలను ప్రదర్శిస్తూ ఆ భూమిని స్వాధీన పరచుకొని ఫెన్సింగ్ చేశారు. ఇప్పటికే దీనికి సంబంధించి అన్ని రకాల అనుమతులు తీసుకున్నారు. కానీ బాధితులకు మాత్రం న్యాయం చేయలేదు. దీంతో ప్లాట్లు కొనుగోలు చేసిన భాదితులు లభోదిభో అంటున్నారు. ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

### సెటిల్ మెంట్ కు స్కెచ్

మాధవ నగర్ బైపాస్ రోడ్డులో విలువైన భూములను కొనుగోలు చేసి విల్లాలు నిర్మిస్తున్న ఓ ప్రముఖ కేబుల్ వ్యాపారి ఈ వివాదంలోకి తల దూర్చారు. ఫైనాన్షియర్స్ ఆధీనంలో ఉన్న ఆ భూమిని జేజే డెవలపర్స్ నుంచి కొనుగోలు చేసినట్లు చెబుతూ తన వద్ద పని చేసే ఓ వ్యక్తి పేరిట అగ్రిమెంట్ సృష్టించి అందులో నుంచి కొంత భూమిలో ఫెన్సింగ్ చేసి, సుమారు 20 మందికి పైగా ప్రైవేటు సైన్యాన్ని కాపలాగా ఉంచారు. ఇటీవల ఫైనాన్సియర్స్ పై దాడి చేయగా, ఇరువర్గాలు ఒకరిపై ఒకరు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు చేసుకున్నారు. ఆ తర్వాత పోలీసులను మేనేజ్ చేసుకుని ఇరు వర్గాలు రాజీ కుదుర్చుకున్నట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో పోలీసులు ఎలాంటి కేసు నమోదు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. సెటిల్ మెంట్ లో ఆరితేరిన ఆ కేబుల్ వ్యాపారి, ఫైనాన్షియర్ తో సంప్రదింపులు జరపడంలో సఫలీకృతులయ్యారు. ఇంకేముంది ఇరు వర్గాలు ఒక్కటై పైసా పైసా కూడబెట్టి ప్లాట్లు కొనుగోలు చేసిన అమాయకుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.

### సిఎంఓ కు చేరిన పంచాయతీ

సుమారు రూ.60 కోట్ల విలువచేసే భూమిని కాజేసేందుకు బడా బాబులు ఆడిన దొంగాట బట్ట బయలు కాగా, ఈ వ్యవహారం కాస్త ముఖ్యమంత్రి కార్యాలయం వరకు వెళ్లినట్లు తెలిసింది. ఈ మేరకు లోతైన విచారణ చేపట్టి పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని ఇంటలిజెన్స్ అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ప్రభుత్వ ఆదేశాలతో స్పందించిన ఇంటలిజెన్స్ అధికారులు గత రెండు రోజులుగా మాధవ నగర్ బైపాస్ రోడ్డులో గల ఆ భూమిని పరిశీలించి పూర్తి వివరాలు సేకరించినట్లు సమాచారం. పట్టాదారులు, డెవలపర్స్, ఫైనాన్షియర్స్ తో పాటు ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితుల నుంచి ఆధారాలు సేకరించడంతో కుట్రలకు తెరలేపిన బడా బాబుల గుండెల్లో రైళ్లు పరుగెడు తున్నాయి.

## రోడ్డును తవ్వేసారు

ఇంటలిజెన్స్ వర్గాలు విచారణ చేపట్టడంతో రియల్ వ్యాపారుల్లో దడ మొదలైంది. ఈ వెంచర్ కు వెళ్ళే ప్రధాన రోడ్డును తవ్వేసారు. ఈ భూమిలోకి వెళ్లకుండా ఉండేందుకు రోడ్డుపై గుంతలు తవ్వడం వెనుక ఆంతర్యం ఏమిటో తెలియాల్సి ఉంధి.

# అక్రమార్కులకు వరంలా ఉపాధి హామీ పథకం...!

- ఉపాధిహామీలో ఆగని అక్రమాల పరంపర
- కల్లెడలో పనికి రాకున్నా హాజరు

**మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 05**

ఉపాధిహామీ పథకం అక్రమాలకు కేరాఫ్ గా మారుతోందా?.. అంటే ఔననే సమాధానమే వస్తోంది చాలామంది నుంచి. క్షేత్రస్థాయిలో ఈ పథకాన్ని నిర్వహించేవారికి బంగారు గుడ్లు పెట్టే బాతులా మరుతోందీ పథకం.మూడు మస్టర్లు ఆరు హాజర్లు అన్న చందంగా మారుతున్నది ఉపాధి హామీ పథకం.ఈ పథకంలో అంతా ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు అంతా కనికట్టుగా మారింది. తప్పుడు మస్టర్లు,పనుల్లో అక్రమాలు,వేతనాల్లో కోత వంటి అక్రమాలకు ఉపాధి హామీ పథకం చిరునామాగా ఉంది.సామాజిక తనిఖీలు,ప్రజావేదిక విచారణల్లో రూ.లక్షల్లో అవినీతి బహిర్గతమౌతున్నప్పటికీ అక్రమాల పరంపర మారడం లేదు.ఆలూరు మండలంలోని కల్లెడ గ్రామంలో ఒక కూలీ పనికి హాజరైతే చాలు వారి కుటుంబంలో అదనంగా మరో ఇద్దరికి హాజరు వేస్తున్నట్టు గ్రామంలో చర్చించుకుంటున్న ఘటన మండలంలో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. గ్రామంలోని ఉపాధి హామీ పనుల్లో కొంత మంది కూలి చేస్తే ఇంకొంత మంది హాజరు వేసి వారి నుంచి సగం డబ్బులు తీసుకుంటున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.ప్రయివేట్ కళాశాల అధ్యాపకుడు, రాజకీయ నాయకులతోపాటు వారి ఇంట్లో ఉన్న మహిళలకు సైతం మస్టర్ లో హాజరు వేసినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.నిజంగా పనులు చేసిన వారికి సరిగా డబ్బులు రాక ఇబ్బందులు పడుతుంటే,ఎలాంటి కూలి చేయకుండానే ఇతరులకు హాజరు వేసి డబ్బులు



ఇస్తున్నారని కూలీలు వాపోతున్నారు.అందులో సగం హాజరు వేసిన వ్యక్తికి అందుతున్నట్లు సమాచారం. ఇలాంటి వారిపై ఉన్నత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## చర్యలు తీసుకుంటాం.
## -ఎంపీడీఓ క్రాంతి.

కల్లెడ గ్రామంలో అక్రమ హాజరు వేసినట్లు మాదృష్టికి వచ్చింది. పరిశీలిస్తున్నాం.అక్రమ హాజరు వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

# కట్టారు... వదిలి పెట్టారు...

(మొదటిపేజీ తరువాయి..)



కేంద్రంలో ఎస్ డిఎఫ్ నిధులు 10 లక్షల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని నిర్మించారు. కానీ ఇంకా ఈ ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభానికి నోచుకోలేదు. ఈ ఆరోగ్య ఉప కేంద్రం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆరోగ్య ఉపకేంద్రం తాళం పగులగొట్టి ప్రతిరోజు కొంత మంది వ్యక్తులు మద్యం సేవిస్తూ అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పలు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇప్పుడున్న ఆరోగ్య ఉపకేంద్రాన్ని అద్దె భవనంలో కొనసాగిస్తున్నారని, అద్దె భవనం ఇరుకుగా ఉండడంతో ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించాలని పలువురు కోరుతున్నారు.

# ఇంత నిర్లక్ష్యమా?...

(మొదటిపేజీ తరువాయి..)

రుద్రూర్ గ్రామంలోని గాంధీ చౌక్ వద్ద అద్దె భవనంలో గ్రంథాలయాన్ని కొనసాగిస్తున్నారు. ఈ అద్దె భవనం ఇరుకుగా ఉండడంతో గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. నూతన గ్రంథాలయం నిర్మించి కూడా ఇంకా ప్రారంభానికి నోచుకోవడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు.



గ్రంథాలయాన్ని ప్రారంభించడానికి ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించాలని స్థానిక ప్రజలు, గ్రంథాలయ పాఠకులు కోరుతున్నారు.

# ఎమ్మెల్సీ కి సన్మానం



**సిరికొండ, మార్చ్ 5 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**
టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మండలంలోని గుడి లింగాపూర్ గ్రామానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో పెద్ద వాళ్ళు గ్రామ పరిధిలోని శ్రీ హిల్స్ అన్నపూర్ణేశ్వరి మాత మందిర సమీపంలో అన్నపూర్ణేశ్వరి మాత ఆలయానికి దర్శనార్థం వెళ్లగా పెద్దవాల్గోట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ల్యాఖత్ అలీ నర్సారెడ్డి రాములు నరసింగరావు శ్రీనివాస్ సురేందర్ తదితరులు ఘనంగా సన్మానించారు అన్నపూర్ణ మాత ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

## విరాళ దాతకు సన్మానం...!!!



ముప్కాల్:– ముప్కాల్ మండల కేంద్రంలో నిర్మితమౌతున్న 'ఇండోర్ స్టేడియం' నిర్మాణం కోరకు స్థానిక మండల కేంద్రానికి చెందిన కొమ్ముల సంకీర్త్ రెడ్డి (USA) తనవంతు సాయంగా రూ.50 వేల రూపాయలను మంగళవారం రోజు క్రీడా నిర్మాణ భాద్యులకు అందజేశారు. ఈ సందర్భంగా విరాళ దాత అయిన కొమ్ముల సంకేత్ రెడ్డిని నిర్మాణ భాద్యులు, పలువురు క్రీడాకారులు, గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.గంగాధర్ మాట్లాడుతూ ఇండోర్ స్టేడియం నిర్మాణం కోరకు పలువురు ప్రముఖులు, దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.గంగాధర్, రిటైర్డ్ ఉద్యోగస్తులు నునుగొండ అంజయ్య, పుష్పానాథ్ రెడ్డి, పల్లికొండ గోపీనాథ్, టి.సాయన్న, మోతె గంగారెడ్డి, గద్దల గంగారాం, ముస్కు మోహన్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## నేటి నుంచి స్వామి వారి ఉత్సవాలు ప్రారంభం...!!!!



ముప్కాల్: పడిలేచిన మర్రిచెట్టు దేవస్థానం 'శ్రీ మహా శివలింగేశ్వర స్వామి' మహోత్సవాలు బుధవారం రోజు ఉదయం ప్రారంభమై ఈ నెల 9 శనివారం రోజుతో ముగుస్తాయని గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు కనుగుంట లింగం మంగళవారం రోజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజుల పాటు స్వామి వారి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతాయని అన్నారు. అదేవిధంగా 9 శనివారం రోజున భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. మండలం లోని ఆయా గ్రామాల నుంచి ప్రజలు, స్వామి వారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు..

# 6 గ్యారంటీలు తప్పకములు చేస్తాం మాజీ మంత్రి బోధన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**బోధన్,,, మర్చ్5(ప్రజా జ్యోతి),**
మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం ఆరు గ్యారంటీలలో ఐదు పథకాలను అమలు చేస్తున్నామని మరొక పథకం త్వరలోనే ప్రారంభిస్తామని మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆయన బోధన్ మండలం ఏరాజ్ పల్లి గ్రామంలో 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పక అమలు చేస్తుందని వాటిలో ఐదు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని మహిళలకు పెన్షన్లు ఇవ్వడం ఒకటే మిగిలి ఉందని అన్నారు అది కూడా త్వరలోనే ప్రారంభిస్తామని అని చెప్పారు ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలి తప్ప అభివృద్ధి విషయంలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో నాయకులు ఇచ్చే తైలాల కోసం ఆశ పడవద్దు అన్నారు అలా ఆశ పడితే సమాజంలో అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు అభివృద్ధి పనుల విషయంలో అధికారులు ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు అనంతరం పలువురు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో బోధన్ ఎంపీపీ బుద్ధ సావిత్రి జడ్పిటిసి గిర్దావర్ లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలు దిశగా కాంగ్రెస్ పాలన

## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి .



నవీపేట , ప్రజాజ్యోతి , మార్చ్ –5 . ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజానికానికి ఇచ్చిన వాగ్దానాల మేరకు ఆరు గ్యారంటీల అమలు దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు . నవీపేట మండల కేంద్రంలో మంగళ వారం గృహజ్యోతి పథకం ప్రారంభించారు ..ఈ సందర్భంగా ఆయన మాట్లాడ్తూ ఆరు గ్యారంటీల లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ప్రారంభం కాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , ఆరోగ్యశ్రీ 10 లక్షల కు పెంపుదల చేయగా నేడు 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్ , 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తు సదుపాయం అమలులోకి తెచ్చిందన్నారు . ఈ పథకాల్లో అర్హులెవరు తప్పిపోకుండా సంబందిత అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు . విద్యుత్తును పొదుపుగా వినియోగించుకుంటూ సద్వినియోగం చేసుకోవాలన్నారు . ఆరోగ్యశ్రీ లో పరిమితి పెంచినందున ప్రయివేటు ఆసుపత్రుల్లో ఇష్టానుసారంగా బిల్లులు వేస్తె ఉపేక్షించేది లేదని ప్రభుత్వ నిబంధనల మేరకే చెల్లింపులుంటాయనేది గమనించాలన్నారు . గత కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పులపాలు కాగా నేడు ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకుంటూ సంక్షేమ పథకాల అమలుకు తీవ్రంగా కృషి చెయ్యవలసిన పరిస్థితి నెలకుందన్నారు . ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ శ్రీనివాస రావు ,ఏఈ ప్రవీణ్ , ఎండివో నాగనాథ్ ,ఎమ్మార్వో నారాయణ , కాంగ్రెస్ నాయకులు గడుగు గంగాధర్ , శ్రీనివాస గౌడ్ , మోస్రా సాయరెడ్డి , కిషన్ రావు , నర్సింగ్ రావు , రాజెందర్ గౌడ్ , భగవాన్ తదితరులు పాల్గొన్నారు .

# రైతులకు ఆధునిక, సాంకేతిక విధానాలపై అవగాహన..!!

ముప్కాల్: ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పించేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక నూతన విధానాన్ని అమలు చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి రాజ్ కుమార్ మంగళవారం రోజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నూతన పద్ధతులను రైతు వేదికల ద్వారా రైతులకు అవగాహన కలిగేలా వీడియో కాన్ఫరెన్స్ విధానంతో ముందుకు సాగుతుందని అన్నారు. బుధవారం రోజు ఉదయం 11 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇట్టి కార్యక్రమం ప్రారంభించనున్నారని అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొంటారని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించే ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల రైతులతో పాటు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, సొసైటీ ఛైర్మన్ లు, సెక్రటరీలు, రైతు సంఘం నాయకులు పాల్గొనాలని కోరారు.

## బైపాస్ రోడ్డు వేసి మోర్తాడ్ మండలాన్ని అభివృద్ధి చెయ్యండి?

**మోర్తాడ్ మార్చ్ 05 ప్రజా జ్యోతి ప్రతినిధి షేక్ హుస్సేన్**



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలో 63 వ జాతీయ రహదారి ని బైపాస్ గుండా విస్తరించాలని మోర్తాడ్ మండల ప్రజలు చిరు వ్యాపారులు, ఇంటి యజమానులు డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు . బైపాస్ విస్తరణ లో భాగంగా మోర్తాడ్ మండలం కాబట్టి పాత రహదారి విస్తరణ చేస్తే ప్రమాదాలు జరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని, ఆలాగే మండలం రూపురేఖలు లేకుండా మారుతుంది అని అందుకు బైపాస్ రోడ్డు చేపట్టాలని డిమాండ్ చేసారు. చిరు వ్యాపారులు,ఇంటి యజమానులు నిరసన తెలిపారు ఉన్న రోడ్డు నే విస్తరిస్తే చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపోయి మోర్తాడ్ అభివృద్ధి లో వెనక్కి వెళ్తుంది అని అందుకే బైపాస్ రోడ్డు వేసి మోర్తాడ్ అభివృద్ధి కి తోడ్పడలని కోరారు.

# ఆడపిల్లలను మగవారితో సమానంగా చూడాలి

## జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి

**సిరికొండ ,మార్చ్ 5 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**
సమాజంలో ఆడపిల్లలను మగవారితో సమానంగా చూడాలని జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు నిర్వహించిన బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరం ఆమె మాట్లాడుతూ పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, బ్రతకనిద్దాం, చదవనిద్దాం అని నినాదంతో భేటీ బచావో బేటి పడావో అనే కార్యక్రమం జనవరి 22 2015లో హర్యానా రాష్ట్రంలోని పానిపట్టు జిల్లాలో ప్రారంభించడం జరిగిందని దేశంలో బాలబాలికల నిష్పత్తులు చాలా వ్యత్యాసం ఉన్న 100 జిల్లాలను జెండర్ క్రిటికల్ జిల్లాలుగా గుర్తించి ఈ జిల్లాలో వివిధ శాఖల మధ్య సమన్వయంతో కూడిన కార్యచరణను ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను రూపొందించి ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని దీనిలో



భాగంగా 2011లో అత్యల్ప బాలికలను నిష్పత్తి 914 గా నమోదైన హైదరాబాద్ జిల్లాను ఎంపిక చేయడం జరిగిందని మరియు రాష్ట్రస్థాయిలో రాష్ట్ర టాస్క్ ఫోర్స్ మరియు జిల్లాస్థాయిలో జిల్లా టాస్ఫోర్స్ ఏర్పాటయ్యాయి హైదరాబాదులోనే కాకుండా రాష్ట్ర మంత్రులు ఈ కార్యక్రమం కింద వివిధ శాఖల అధికారులతో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం వివక్షతతో కూడిన లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడమని బాలికల ఉనికి మరియు రక్షణ అందరు బాధ్యతగా అవగాహన పెంచడం బాలికలకు విద్యా అవకాశాలు అందేలా చూడడం బాలికలందరూ ఉన్నత విద్యా పూర్తిచేసేలా చూడడం మరియు ప్రోత్సహించడం తదితర విషయాలను ఉద్దేశాలను నెరవేర్చేందుకు రాష్ట్ర మరియు జిల్లాస్థాయిలో ప్రజలు వివిధ సామాజిక సంస్థల భాగస్వామ్యంతో వివిధ ప్రచార కార్యక్రమాల నిర్వహణ ద్వారా బాలికల పట్ల సానుకూల దృక్పథాన్ని పెంచి ప్రయత్నం జరుగుతుందని అన్నారు అన్నారు మహిళలకు విద్య హక్కు చట్టం బాల్యవివాహాలను నిషేధ చట్టం గురించి విస్తృత అవగాహన సక్రమాలకు చర్యలు శిక్షణ కార్యక్రమాలు తదితర అంశాల పైన అవగాహన కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవీంద్రరావు ఎంపీడీవో లక్ష్మీప్రసాద్ సిడిపిఒ స్వర్ణలత డిపిఒ చైతన్య గ్రేడ్ వన్ సూపర్వైజర్లు ఏ దర్శిని సవిత పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రాంబాబు మహిళా సాధికారిక అధికారులు పుష్ప సౌమ్య స్వప్న అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు అంగన్వాడి ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# భీంగల్ లో బీఆర్ఎస్ కు బీటలు

## త్వరలో కాంగ్రెస్ లో చేరనున్న ముఖ్య నేత?




**భీమ్ గల్ మార్చి 5 (ప్రజాజ్యోతి)** గతంలో మున్సిపల్ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ గెలుపు కోసం క్రియా శీలక పాత్ర పోషించినటువంటి పట్టణానికి చెందిన బీయర్ఎస్ ముఖ్య యువనేత కాంగ్రెస్ పార్టీ లో చేరేందుకు సన్నాహాలు ముమ్మరం చేసినట్లు విశ్వసనీయ సమాచారం.అంతే కాకుండా ఇతను మాజీ మంత్రి ,ప్రస్తుత ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కి ,అతని తమ్ముడు అజయ్ రెడ్డి కి అత్యంత సన్నిహితుడే కాకుండా కుటుంబ సభ్యుడిలా మేదిలేవాడు. ఇలాంటి యువ నాయకుడు పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరడం భీంగల్ బీఆర్ఎస్ కు భారీ షాకెనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు . కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన నుండి ఆ నేత కాంగ్రెస్ లోనే చెరెందుకు సుముఖంగా ఉండడమే ఇందుకు కారణమని తెలిసింది .ఇదిలా ఉండగా ఈ యువ నేత తన అనుచర ఘనం సూమరు 100 మంది తో కాంగ్రెస్ పార్టీ లో చెరెందుకు అన్ని సన్నాహాలు పూర్తి అయినట్లు తెలిసింది. ఈ యువ నేత ఆగమానానికి కాంగ్రెస్ స్థానిక నాయకులు అభ్యంతరం తెలపక పోగా సామాజిక వర్గం ప్రాతిపాధికనా అధిష్టానం ఆలోచనలో పడినట్లు తెలుస్తోంది.వచ్చే పార్లమెంట్ ఎన్నికలే టార్గెట్ గా బాల్కొండ కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్, జిల్లా పార్టీ ప్రెసిడెంట్ మానాల మోహన్ రెడ్డి లు పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఈ బీయర్ఎస్ ముఖ్య నేత గత ఎన్నికల్లో ప్రధాన పాత్ర పోషించి ప్రచారం నిర్వహించాడని ఇతనిని వదులుకోవద్దని అనుకుంటు న్నట్లు వినికిడి.సామాజిక వర్గానికి చెందిన ఈ నాయకుడు కాంగ్రెస్ లో చేరడం . పట్టణం లో అదే సామజిక వర్గం అధిక ఓట్లు కలిగి ఉండడం కొస మెరుపు.ఈ నేత చేరికతో కాంగ్రెస్ కు భారీగా లబ్ది చేకూరానుందని స్థానికులు భావిస్తున్నారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 05:** ఇందూరు నగరంలోని 50 వ డివిజన్ లో గల నల్ల హనుమాన్ దేవులయం లో రెడ్డికా సంఘం ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి మంగళవారం రోజున నిర్వహించే సత్యనారాయణ స్వామి వ్రతలు మరియు అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ హనుమంతుని ఆశీర్వాదంతో ఇందూర్ ప్రజలందరు సుఖసంతోషాలతో, అష్టఐశ్వర్యలతో, ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ ఇంతా మంచి దైవకార్యాన్ని చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు మరియు వారికీ సహకరిస్తున్న భక్తులందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు,జ్ఞానేశ్వర్,యాగ్రం ప్రకాష్,సుధాకర్, రమేష్, వంశీ, నర్సింగ్, నరసయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మీనారాయణ, స్థానిక కార్పొరేటర్ బట్టు రాఘవేందర్, మఠం పవన్, దీపక్, బాలకృష్ణ, ఆనంద్,పవన్ ముందడ,మరియు నాయకులు, కలోని వాసులు,తదితరులు పాల్గొనడం జరిగింది.



# గృహ జ్యోతిని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 05 :** నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపడానికే గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం రెంజల్ మండలంలోని సాటపూర్ గ్రామంలో గృహజ్యోతి పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి పూలమాల శాలలతో సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయడం జరుగుతుందని, ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు నాలుగు గ్యారెంటీ పథకాలను ప్రవేశపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలుస్తుంది అన్నారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి ఏమీ లేదని, పథకాలను మాత్రం ప్రజలకు అందించలేదని అన్నారు. గృహ జ్యోతిలో 200 యూనిట్ల లోపు విద్యుత్తును వినియోగించుకోవాలని, విద్యుత్తును వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. గ్రామాలలో రాబోయే వేసవికాలంలో త్రాగునీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రాబోయే రోజుల్లో ధరణిలో ఉన్న భూ సమస్యలను కూడా తాహాసిల్దార్ ఆధ్వర్యంలోని రిజిస్ట్రేషన్ కొనసాగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్ ఎల్ రాజు, కాంగ్రెస్ జిల్లా నాయకులు అంతిరెడ్డి రాజిరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు సాయ రెడ్డి, మాజీ సర్పంచ్ లు జావిదోద్దీన్, శనిగరం సాయరెడ్డి, కాంగ్రెస్ నాయకులు సాయిబాబా గౌడ్, లచ్చవార్ నితిన్, రాకేష్, శ్రీకాంత్, సద్దాం, రవి, కిరణ్, కృష్ణ, శంషొద్దీన్, మండల జిల్లా కాంగ్రెస్, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ సన్మానించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 05:** హైదరాబాద్ లో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ గా నియమింపబడిన తాహెర్ బిన్ హందం ఈరోజు బాధ్యతలు తీసుకున్న సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ కార్యాలయంలో ఆయనను సన్మనించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి , ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్సీ అరికల నర్సారెడ్డి గారు,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# తెలుగు ప్రాచీన శాస్త్ర కావ్యాలు- లక్షణ గ్రంథాలు సమాలోచన అనే అంశంపై జాతీయ సదస్సు




**తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి మార్చ్ 05:** తెలంగాణ విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ మరియు ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం నెల్లూరు, భారతీయ భాషా సంస్థ మైసూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో "తె%ఎ%లుగు ప్రాచీన శాస్త్ర కావ్యాలు, లక్షణ గ్రంథాలు- సమాలోచన" అనే అంశంపై రెండురోజుల జాతీయ సదస్సులో భాగంగా మార్చి 5వ తేదీన సభాధ్యక్షులు తెలుగు అధ్యయన శాఖ అధ్యక్షులు డా. సిచ్. లక్ష్మణ చక్రవర్తి గారి అధ్యక్షతలో ప్రారంభోపన్యాసం ప్రాజెక్టు డైరెక్టర్ తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం నెల్లూరు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ గారి ప్రసంగంతో సభలు ప్రారంభమయ్యాయి. ప్రారంభోపన్యాసంలో మాట్లాడుతూ శాస్త్ర గ్రంథాలను చదవడం మూలంగా మన ప్రాచీనులు మనకందించిన శాస్త్రీయ అంశాలను తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. శాస్త్ర గ్రంథాలు అధ్యయనం ద్వారా పావులూరి మల్లన గణితశాస్త్ర సంగ్రహం, నాడీనిదానం, నేత్ర దర్శనం మొదలైన గ్రంథాలలో శాస్త్రీయ అంశాలు దాగున్నాయన్నారు. కీలకోపన్యాసం చేసిన ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ శస్త్రం, శాస్త్రం, కావ్యం ఈ మూడు కావ్యానికి ఆలంబనాలు అన్నారు. శస్త్రంతో, శాస్త్రంతో పాటు హృదయాన్ని జోడించినవారు తెలుగు కవులు అన్నారు. విశిష్ట అధ్యక్షులుగా విచ్చేసినటువంటి తెలంగాణ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఎం. యాదగిరి గారు ప్రసంగిస్తూ ఇలాంటి సాహిత్యంపై ఇంకా పరిశోధనలు జరగాలి, ఇలాంటి సదస్సులు ఇంకా నిర్వహించాలని సదస్సు కన్వీనర్ ఆచార్య కరిమిండ్ల లావణ్య మరియు సభాధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశానికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. ఆరతి, ఆత్మీయ అతిథిగా ఆచార్య పి. కనకయ్య హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. మొదటి సమావేశం ఆచార్య సాగి కమలాకర శర్మ గారి అధ్యక్షతన ప్రారంభమైంది. డా. కె.ఎన్.వి.వి. సూర్య నారాయణ మూర్తి గారు శాస్త్ర కావ్యాలు – యోగ శాస్త్రం అనే అంశంపై ప్రసంగిస్తూ యోగ శాస్త్రానికి ఉన్న లక్షణాలను తెలుపుతూ "జీవాత్మను పరమాత్మలో ఏకం చేయడమే యోగం" అన్నారు. ప్రతి వ్యక్తి కూడా సామాజిక మాధ్యమాలకు కేటాయించిన సమయంలో యోగ చేస్తే ఎంతో ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉందని ఉపదేషమిచ్చారు. శాస్త్ర కావ్యాలు – వైద్య శాస్త్రం అనే అంశంపై ప్రసంగించిన డా. గోలిపెంచల ప్రసాద్ గారు ప్రసంగిస్తూ తెలుగు కావ్యాలైన పరమయోగి విలాసం, ఆముక్త మాల్యద వంటి ప్రబంధాలలో ప్రస్తావించబడిన వైద్య శాస్త్ర అంశాలను గురించి తెలియజేశారు. తెలుగులో పరిశోధన ఆసక్తి ఉన్న పరిశోధకులు ఇంకా ప్రాచీన కావ్యాలలో ప్రస్తావించబడిన వైద్య శాస్త్ర అంశాలను వెలికితీయల్సిన ఆవశ్యకత ఉందని ఆధునిక పరిశోధకులపై ఉందన్నారు. తెలుగు ప్రాచీన కావ్యాలు – పర్యావరణ శాస్త్రాంశాలు అనే అంశంపై ప్రసంగించిన కోయి కోటేశ్వర రావు గారు విద్య అనగా పర్యావరణ ఎరుక. ఇటువంటి ఎరుక మనకు చాలా అవసరం అన్నారు. సంస్కృత కావ్యాలలో ఉన్న పర్యావరణ శాస్త్ర అంశాలు తెలుగు కావ్యాలలో కన్పించడం లేదన్నారు. జాతక కథల్లో కూడా పర్యావరణ స్పృహ ప్రస్తావించబడిందన్నారు. సభాధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర శర్మ గారు శాస్త్ర కావ్యాలు – జ్యోతిష్య శాస్త్రం అనే అంశంపై ప్రసంగిస్తూ ప్రకృతులను బట్టి కాలంలో మారుతుందన్నారు. ప్రధానంగా నివారణోపాయాలు చెప్పేదే జ్యోతిష్య శాస్త్రం, సూచక శాస్త్రం అన్నారు. జ్యోతిష్య శాస్త్రం మహా భారతం కంటే పెద్దదన్నారు. జ్యోతిష్య శాస్త్రంలో కాల స్పృహ గురించి కూడా ప్రస్తావించబడింది అన్నారు. ఇప్పుడు శాస్త్రజ్ఞులు చెప్తున్నటువంటి ఓజోన్ పొర ప్రస్తావన ప్రాచీన కావ్యాలలో ప్రస్తావించబడిందే అన్నారు.మధ్యాహ్నం తర్వాత జరిగిన రెండవ సమావేశానికి ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించి వ్యాకరణ శాస్త్ర గ్రంథాలలో ప్రస్తావించబడిన శాస్త్ర అంశాలను గురించి తెలిపారు. అలంకార శాస్త్ర కావ్యాలు అనే అంశంపై ప్రసంగించిన డా. గంధ్ర లక్ష్మణరావు గారు ప్రసంగిస్తూ రసానుభూతిని కలిగించే గుణం కావ్యాలలో ఉండాలన్నారు. డా. సంగనభట్ల నరసయ్య చంధశాస్త్ర కావ్యాలు అనే అంశంపై ప్రసంగిస్తూ శస్త్ర శబ్దం నుండి పుట్టిందే శాస్త్రం అన్నారు. శాస్త్రం అనేది కల్పనామయం కాదు అన్నారు. కావ్యం ఎప్పుడూ శాస్త్రం కాజాలదన్నారు. కేవలం పద్యరూపంలో ఉన్నంత మాత్రాన కావ్యాన్ని శాస్త్ర కావ్యం అనలేమన్నారు. ఇలా అనాలంటే ప్రాచీన కావ్యాలన్ని శాస్త్ర కావ్యాలే అవుతాయన్నారు. డా. బూర్ల చంద్రశేఖర్ గారు శాస్త్ర కావ్యాలు – వ్యవసాయ శాస్త్రం అనే అంశంపై ప్రసంగిస్తూ శాస్త్రాల గురించిన జ్ఞానం పరంపరంగా రావటంలేదన్నారు. 60 రోజుల్లో పండే పంటలను గురించి ఐతరేయ బ్రాహ్మణంలో, సస్యానందం అనే లక్షణ గ్రంథాలలో ప్రస్తావించబడిందన్నారు. శాస్త్ర కావ్యాలు – వైద్య శాస్త్రం అనే అంశంపై ప్రొ. జి. రామేశ్వరం ప్రసంగించారు. శాస్త్ర కావ్యాలు – వేదాంతం – అద్వైతం అనే అంశంపై ప్రసంగించిన డా. రాంభట్ల పార్వతీశ్వర శర్మ గారు శాస్త్ర కావ్యాలలో ప్రస్తావించబడిన వేదాంత, అద్వైత అంశాలను గురించి తెలియజేశారు.

# ప్రజా పాలన సేవా కేంద్రాల నిర్వహణను పర్యవేక్షించాలి

## ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లకు కలెక్టర్ ఆదేశం

## వివరాల నమోదులో అక్రమాలకు ఆస్కారం కల్పిస్తే కఠిన చర్యలు

## అర్హులందరికి రూ. 500 లకే గ్యాస్, ఉచిత విద్యుత్

## సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 05:
అభయహస్తం ఆరు గ్యారంటీలలో భాగంగా ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి కింద గృహావసరాలకు ప్రతీ నెల 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని లబ్ది పొందేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే ఎంపీడీఓ కార్యాలయాలు, మున్సిపల్ వార్డు కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాల ద్వారా అర్హులైన లబ్ధిదారుల వివరాలను ఆపరేటర్ల ద్వారా నిర్ణీత సాఫ్ట్ వేర్ లో అప్ డేట్ చేయించి ఆన్ లైన్లో పంపించాలని, ఈ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలను ఆదేశించారు. ప్రజా పాలన సేవా కేంద్రాల ద్వారా సాఫ్ట్ వేర్ లో వివరాల నమోదు విధానంపై జిల్లా కలెక్టర్ లతో మంగళవారం విద్యుత్ శాఖ కార్యదర్శి రిజ్వీ, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరాలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆయా మండలాల ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజా పాలన సేవా కేంద్రాల ఆపరేటర్లకు వీ.సీ ద్వారా ఆయా అంశాలపై అవగాహన కల్పిస్తూ మార్గనిర్దేశం చేశారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ఇప్పటికే క్షేత్రస్థాయి నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేశామని, తెల్ల రేషన్ కార్డు వివరాలు, ఆధార్ కార్డు వివరాలు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలు లింక్ ఉన్న దరఖాస్తుదారులకు ప్రభుత్వం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తోందని కలెక్టర్ గుర్తు చేశారు.

అయితే, ప్రజా పాలన దరఖాస్తులు అందించిన సమయంలో వివరాలు సరిగ్గా నమోదు చేసుకోలేకపోయిన దరఖాస్తుదారులకు మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాల ద్వారా లబ్ది చేకూర్చాలనే ప్రధాన ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ కేంద్రాల ద్వారా లబ్ధిదారుల గ్యాస్, ఆధార్, రేషన్ కార్డు, విద్యుత్ మీటర్ నెంబర్ తదితర వివరాలను సరి చేయాల్సి ఉంటుందని సూచించారు. ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకోలేకపోయిన వారి నుండి నూతన దరఖాస్తులను సైతం సేవా కేంద్రాలలో స్వీకరించి వివరాలను సాఫ్ట్ వేర్ లో నమోదు చేయాలని అన్నారు. సంబంధిత సాఫ్ట్ వేర్ లో వివరాలను ఎలా అప్ డేట్ చేయాలనే దానిపై ఒక్కో అంశం వారీగా కలెక్టర్ క్షుణ్ణంగా తెలియజేశారు. లాగిన్ ఎలా కావాలి, పాస్ వర్డ్ మార్చుకోవడం తదితర విషయాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. లబ్ధిదారుల ఆధార్ కార్డు/తెల్ల రేషన్ కార్డు, మొబైల్ నెంబర్ ద్వారా ప్రజా పాలన దరఖాస్తును గుర్తించాలని, అనంతరం తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్/విద్యుత్ మీటర్ నెంబర్ సరిపోలితే సదరు లబ్ధిదారులు ఇప్పటికే మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలను అర్హులుగా ఎంపికైనట్టు నిర్ధారిస్తూ దరఖాస్తుదారులకు ఈ విషయం తెలియజేయాలన్నారు. ఒకవేళ వివరాలు సరిపోలని పక్షంలో మరోసారి సరైన వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్యాస్ కనెక్షన్ దరఖాస్తుదారు పేరిట కాకుండా కుటుంబ సభ్యులలో ఎవరి పేరిట ఉంటే, వారి ఆధార్ నెంబరును మహాలక్ష్మి పథకం వివరాలలో నమోదు చేయాలని అన్నారు. అయితే సదరు కుటుంబ సభ్యుడి పేరు తెల్ల రేషన్ కార్డులో తప్పనిసరిగా ఉండాల్సి ఉంటుందన్నారు. ప్రజా పాలన సేవా కేంద్రాలలో అవసరమైన మేర దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచాలని, సేవా కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. కాగా, వివరాల నమోదు, వాటిని సరిచేసే విషయంలో ఎవరైనా అక్రమాలకు ఆస్కారం కల్పిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. వివరాల నమోదు విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే కలెక్టరేట్ లోని ఈ.డీ.ఎంను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని అన్నారు. ప్రజలు తమ తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలను వెంట తెచ్చుకుని ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా గృహ జ్యోతి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలకు సంబంధించిన వివరాల నమోదు, వాటిని సరి చేసుకోవచ్చని తెలిపారు. ఒక తెల్ల రేషన్ కార్డు పై ఒక గ్యాస్ కనెక్షన్, ఒక విద్యుత్ మీటర్ కనెక్షన్ కు మాత్రమే ఈ పథకాలు వర్తిస్తాయని కలెక్టర్ స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరందు, జెడ్పి సీ.ఈ.ఓ ఉషా, డిప్యూటీ సీ.ఈ.ఓ సుందర వరదరాజన్, డీపీఓ చక్రవర్తి తరుణ్ కుమార్, మెప్మా పీ.డి రాజేందర్, ఆయా మండలాల ఎంపిడిఓలు, ప్రజాపాలన సేవా కేంద్రాల ఆపరేటర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల్లో ఒకరి పై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు.... 510మంది గైర్ హాజర్

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్, 05:**
మంగళవారం జరిగిన రెండవ సంవత్సరం గణితం 2ఏ, బోటనీ, పొలిటికల్ సైన్స్ (సివిక్స్) పరీక్షల్లో జిల్లాలో ఒకరి పై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు కాగా, 510మంది విద్యార్థులు పరీక్షలకు గైర్ హాజరు అయ్యారని జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ రఘురాజ్ తెలియజేశారు. నిజామాబాద్ లోని హరిచరన్ జూనియర్ కళాశాల లో ఒక విద్యార్థి చీటీలు రాస్తూండగా ఫ్లైయింగ్ స్క్వాడ్ పట్టుకుని మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేశామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలిపారు. జిల్లాలో ఈరోజు 97 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. జిల్లాలో జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ, స్క్వాడ్ ల ఆధ్వర్యంలో 50 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించామని తెలియజేశారు.దజిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ రఘురాజ్ నిజామాబాద్ లోనీ కాకతీయ మహిళా జూనియర్ కళాశాల, శ్రీ కాకతీయ ఏ, బీ పరీక్ష కేంద్రాలు, మరో 4కళాశాలలు, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీ రవికుమార్, శ్రీ రజియుద్దిన్ అస్లాం, శ్రీ దేవరామ్ లు 7 పరీక్ష కేంద్రాలను, హైపవర్ కమిటీ డాక్టర్ చిరంజీవి ఆధ్వర్యంలో 6 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు. అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్లు 23 పరీక్ష కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్ లు 8 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారని తెలియజేశారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ రఘురాజ్ తెలిపారు.జిల్లాలో మొత్తం 17,082 మంది విద్యార్థులకు గాను 16,572 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని అన్నారు.

# కోటగిరి అమ్మ అనాధ ఆశ్రమం ద్వారా అనాధలు వికలాంగులకు సేవలు చేయడం గొప్ప విషయం.

కోటగిరి, మార్చి 4, ప్రజా జ్యోతి.
కోటగిరి మండలంలోని అమ్మ అనాధ ఆశ్రమం ద్వారా అనాధలు వికలాంగులకు సేవ చేయడం గొప్ప విషయం అయిన డీ.పావని ఇట్టి అనాధ ఆశ్రమం 2009 ప్రారంభించి ఏందరో అనాధలు ,వికలాంగులను తీర్చి దిద్దారు. ఆమె ఏ రొజు కూడా అధైర్య పడకుండా అమ్మ అయిన వెంకట రమణమ్మ కు తోడుగా ఉండీ ఆశ్రమం నిర్వహించారు.పావని స్వర్గస్తులైన కూడా ఆమె ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లడానికి వెంకట రమణమ్మ తో పాటు మాజీ సర్పంచ్ హంగర్గ స్వరూప కూడా తోడ్పాటు అందిస్తున్నారు. సోమవారం అమ్మ అనాధ ఆశ్రమం లో తాటి రాములు కోటగిరి గారి మనవళ్ళు తాటి సాయిరాం, సంతోష్ లు ఇన్వర్టర్ బ్యాటరీ విరాళం అందించారు. అనాధ ఆశ్రమం లో చదువుతున్న బాల బాలికలు బాగ చదివి మంచి ర్యాంకులు సాధించి మిలిటరీ లో ఉద్యోగాలు సాధించడం హర్షణీయం. అంతే కాకుండా ఆశ్రమ నిర్వాహకురాలు వెంకటరమణమ్మ. చదివించడం తో పాటు వారికి పెళ్లి చేయడం వరకు భాధ్యత తీసుకోవడం మరిచిపోలేని అనుభూతి .ఈ ఆశ్రమం కొరకు




తమవంతు సహకారం యేళ్ళ వేళలా అందిస్తామని చెప్పడం హర్షణీయం అని మాజీ సర్పంచ్ స్వరూప గంగాధర్ అభినందించారు. ఈ కార్యక్రమం లో ఆర్మీ జవన్, నాగరాజు, వెంకటరమణమ్మ, తాటి సత్యనారాయణ, సాధన, మాజీ సర్పంచ్ స్వరూప గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇవ్వాలి..

## మేనిఫెస్టోలో పెట్టి మాట ఇచ్చిన ప్రభుత్వం స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి..

## రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవన్న.



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 05:
మున్నూరు కాపు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇవ్వాలని రాష్ట్ర అద్యక్షులు కొండ దేవన్న అన్నారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ సాధనకై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవన్న, ఎం డి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల రవి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ మేయర్ ఆకుల సుజాత, రాష్ట్ర యువత అద్యక్షులు బండి సంజీవ్, గ్రేటర్ హైదరాబాద్ యూత్ అద్యక్షులు దేషెట్టి శివ, స్టేట్ సెక్రెటరీ గాండ్ల లింగం, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిన్నారెడ్డి, సెక్రెటరీ మధు సుధన్, రాష్ట్ర సలహాదారులు ఆకుల శ్రీ శైలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండ దేవన్న మాట్లాడుతూ.. మున్నూరు కాపులకు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ కై అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిందని, మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలకు మంత్రులకు వినతి పత్రాలు అందజేశామని, మాట ఇచ్చినట్లుగానే ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. మేము ఇది వరకే రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసుకొని జిల్లా అధ్యక్షులు బాజిరెడ్డి జగన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లతో సమావేశం నిర్వహించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 60 లక్షల కు పైగా ఉన్నామని కార్పొరేషన్ సాధనకై సహకరించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల తరువాత బీ అర్ ఎస్, బీజేపి పట్టించుకోవడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం నాయకులు మంత్రి శ్రీధర్ బాబు మాత్రం స్టేట్ ఫైనాన్స్ ఏర్పాటుకు సహకరిస్తామని మాట్లాడడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన కాంగ్రెస్ పార్టీ 64 మంది ఎమ్మెల్యే లకు వినతి పత్రాలు అందజేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో రెండు ఎకరాల భూమి, ఐదు కోట్ల నిధు లు ఇవ్వాలని కోరారు. జనాభా ప్రదిప్రాదికన నిధు లు ఇవ్వాలని అన్నారు. దేశానికి అన్నం పెట్టే కులవృత్తిని ఎంచుకున్న మాకు రాష్ట్ర ప్రభుత్వ అండగా నిలవాల న్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా కులవృత్తిని కొనసాగి స్తున్న మున్నూరు కాపులకు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్, కొండ సురేఖ, సీతక్క లను ఇది వరకే కలిశామని తెలంగాణ ప్రభుత్వం మునురుకాపులను ఆదుకోవాలని అన్నారు.